తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
18 అక్టోబర్ 2024
పేజీలు : 08
Follow :



# ఓ ముఖ్యమంత్రి వర్యా విద్యార్థుల సమస్యలు పట్టవా?

- పెండింగ్ లో ఉన్న 7700 కోట్ల బోధన ఫీజులు, ఉపకారవేతనాల బకాయిలను సత్వరమే విడుదల చేయాలి
- ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, నిరసన ధర్నా

**కాప్రా, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** ఓ ముఖ్యమంత్రి వర్యా విద్యార్థుల సమస్యలు పట్టవా మీకు అంటూ విద్యార్థులు నినదించారు, రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 7700కోట్ల ఇంటర్మీడియట్,డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ,బీఈడీ తదితర కోర్సుల విద్యార్థుల బోధన ఉపకార వేతన ఫీజు బకాయిలను సత్వరమే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈసిఐఎల్ లోని జిహెచ్ఎంసి కార్యాలయ కూడలి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు మిగతా 2లో..

## నెత్తురుడిన బీజాపూర్ హైవే

- పూడూరు గేటు వద్ద ఆర్టీసీ బస్సు బైక్ "ఢీ"కొని ముగ్గురు వ్యక్తుల మృతి
- మిన్నంటిన బంధువుల రోదనలు
- ప్రమాద స్థలాన్ని పరిశీలించిన వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి



మెయిన్‌లో..



## కన్న కూతురినే వ్యభిచార రొంపిలోకి దించే యత్నం

- బాలిక ఫిర్యాదుతో తల్లి పై పోక్సో కేసు
- బాలికను సఖి సెంటర్‌కు అప్పగించిన పోలీసులు
- పోలీసు విధులకు ఆటంకం కలిగించడంతో మరో కేసు

మెయిన్‌లో..



## కుక్కతో భయం భయం

- అద్దె ఇంట్లో 9 కుటుంబాలు ఇంటికి దూరం
- ఓ ఇంట్లో కుక్క ఈనడంతో బెంబేలు
- ప్రభుత్వ ఫోను ఎత్తని మున్సిపల్ కమిషనర్
- కుక్కను సంరక్షణ కేంద్రానికి పంపించేది మాది కాదంటే మాది కాదు
- పశువైద్యాధికారికి ఫిర్యాదు చేయాలంటూ మున్సిపల్ కమిషనర్
- మేము చికిత్సలు మాత్రమే చేస్తామంటూ పశు వైద్యాధికారి
- పాఠశాలలు తెరిచిన వెళ్ళని చిన్నారులు
- ఒక వ్యక్తిని కుక్క కరిచి ఆరు రోజులైనా స్పందించని అధికారులు
- మునిసిపల్ అధికారుల జవాబుదారీతనం ఇదేనా?

3

## జిహెచ్ఎంసి కమిషనర్‌గా బాధ్యతలను స్వీకరించిన ఇలంబర్తి.కె



మెయిన్‌లో..

## ఆమె సంకల్ప స్ఫూర్తి

### స్పేస్ సైంటిస్ట్ అవ్వాలనేది తన జీవిత లక్ష్యం : ఆకర్షణ సతీష్

- లైబ్రరీలు స్థాపిస్తు, విజ్ఞానంను అందిస్తున్న ఆకర్షణ సతీష్ కృషి అభినందనీయం
- కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి
- సెరినిటి ఉన్నత పాఠశాలలో ఆకర్షణ 17వ లైబ్రరీ

2



## విద్యకు నిలయం వికారాబాద్

- గ్రంథాలయ సంస్థలో ఉన్న పుస్తకాలను చదివి పేరు ప్రతిష్టలు సంపాదించాలి
- తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

# ఓ ముఖ్యమంత్రి వర్యా విద్యార్థుల సమస్యలు పట్టవా?

భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ లు సంయుక్తంగా మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రారంభించి, అమలు చేసిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు అదే ప్రభుత్వం ఈ పథకానికి తూట్లు పొడుస్తున్న దని వారు ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యార్థుల పట్ల నిర్లక్ష్య వైఖరి విడనాడాలని వారు డిమాండ్ చేశారు. ఉన్నత విద్యా రంగాన్ని అభివృద్ధి పరచి, మేధో సంపత్తిని పెంచాల్సిన పాలకులు విస్మరిస్తున్నారని అన్నారు. విద్యార్థులను ఓట్లతో ముడిపెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిస్కార దిశగా అడుగులు వేయాలని వారు కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య శాఖ మంత్రిగా ఉండి కూడా ఇతర అంశాలపై దృష్టి సారిస్తున్నారే తప్ప, విద్యారంగ సమస్యలపై సమీక్ష చేయకపోవడం బాధాకరమన్నారు.

గత మూడు సంవత్సరాలుగా సంక్షేమ విద్యార్థు లకు ఫీజులు విడుదల చేయకపోవడంతో ఆందోళన చెందుతున్నారని వారు అన్నారు. బోధన రుసుములు, ఉపకార వేతనాల కోసం రాష్ట్రంలో ఏటా 12.50 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుం టున్నారని వారు అన్నారు. ఇప్పటికే కోర్సులు పూర్తి చేసిన, చదువుతు న్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ విద్యార్థులకు ఉపకారవేతనాలు, బోధన ఫీజులు కలిపి 2021-24 విద్యాసంవత్సరం నాటికే రూ.7700 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ఫీజుల విడుదల్లో ఆలస్యం, సంక్షేమ శాఖలు విడుదల చేసిన బిల్లులు ట్రెజరీల్లో పెండింగ్‌లో ఉండడంతో, విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల కోసం అప్పులు చేసి కళాశాలల్లో ఫీజులు చెల్లించి ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఫీజు బకాయిలను సంక్షేమ శాఖల ద్వారా కళాశాలలకు టోకెన్లు ఇస్తున్నా, ట్రెజరీ నుండి మాత్రం నిధులు మంజూరు కావడం లేదని ఆరోపిం చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ఎన్నికల ప్రచారంలో నేతలు బోధన ఫీజుల బకాయిలను విడుదల చేస్తామని విద్యార్థుల పక్షాన ఉంటామని హామీ ఇచ్చారని, కానీ ఆ హామీని ప్రస్తుతం విస్మరిస్తున్నట్లు అనుమానం కలుగుతోందని వారు ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య శాఖ మంత్రి గా ఉండి కూడా విద్యారంగ సమస్యలపై సమీక్ష చేయకపోవడం బాధాకరమన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 1400 ఇంటర్ కళాశాలల్లో 9లక్షల మంది విద్యార్థులు ఉన్నారని, 944 డిగ్రీ కళాశాలల్లో 6లక్షల మంది విద్యార్థులు, 262 ఇంజనీరింగ్ కాలేజీల్లో ఒక లక్షా 20వేల మంది విద్యార్థులు, 200 పీజీ కళాశాలల్లో 20వేల మంది విద్యార్థులు ఉన్నారని వీరిలో ప్రధానంగా ఉపకార వేతనాల మీదే ఆధారపడి ఉన్నత విద్య అభ్యసిస్తున్నారన్నారు.కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వన్ టైం సెటిల్మెంట్ అంటూ ప్రైవేట్ కళాశాలల్లను భయ భ్రాంతులకు గురిచేస్తున్నదని విమర్శించారు. ఉన్నత విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు.

ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో రాష్ట్రంలో వందలాది ప్రైవేట్ కళాశాలలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రధానంగా అధ్యాపకుల జీతభత్యాలు, కళాశాలల నిర్వహణ తదితర సమస్యలను పరిష్కరించి రాష్ట్రంలో విద్యా రంగ బలోపేతానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కళాశాలల నిర్వహణ చేయలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు కూడా ఉన్నాయని వారు స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు గిరిబాబు, శేఖర్, కార్యవర్గ సభ్యులు మహేష్, సోహైల్, అజీమ్ పాషా, ఆర్తి, అస్మా, దేవి, సంధ్య, నీలిమ, మధురిమ, కీర్తన, నయన, స్వాతి, మంజులత లతో పాటు 400మంది బాధిత విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆనంద్ నగర్ కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి

**అల్వాల్ అక్టోబర్ 17(జనం సాక్షి):** డివిజన్ పరిధిలోని ఆనందరావు నగర్ కాలనీలో రాయుడు చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క సమస్యను పరిష్కరించడానికి కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అధికారుల కు చర్యల కు ఆదేశించారు. చెరువు దగ్గర పేరుకుపోయిన గుర్రపు డెక్కలు దోమల అభివృద్ధికి కారణమవుతున్నాయి, దీని ద్వారా డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, కాలనీవాసుల కష్టాలను తక్షణమే పరిష్కరించాలని అధికారులతో మాట్లాడారు. ఈ చర్యలో ఏఈ అభిషేక్, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, కాలనీ ప్రెసిడెంట్ హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ బీజాపూర్ రహదారిపై ఆటో అదుపుతప్పి యువకుడు మృతి

**చేవెళ్ల,అక్టోబర్ 17 (జనంసాక్షి) :** హైదరాబాద్ బీజాపూర్ రహదారిపై ఆటో అదుపు తప్పి ఆటోలో నుంచి ఎగిరిపడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండలం మర్కల్ గ్రామానికి చెందిన దున్న పోతుల శంకర్ (19) నగరంలోని చేపల వ్యాపారి వద్ద పనిచేస్తున్నాడు. నగరం చుట్టూ జరిగే సంతలలో చేపలు అమ్మేందుకు నిత్యం ఆటోలో వెళ్లేవాడు. గురువారం చేవెళ్ల మార్కెట్లో చేపలు అమ్మేందుకు నగరం నుంచి ఆటోలు బయలుదేరారు. కేసారం గేటు సమీపంలోకి రాగానే ఆటో అదుపుతప్పి ఒకవైపు ఒరగడంతో అందులో నుంచి శంకర్, రాములు రోడ్డుపై పడిపోయారు. శంకర్ తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రాములు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతి దేహానికి పోస్టుమార్టం గురించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

### గురునానక్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యేకు ఆహ్వానించిన సంఘం ప్రతినిధులు

**అల్వాల్, అక్టోబర్ 17 (జనం సాక్షి) :**
శ్రీ గురునానక్ దేవ్ 555వ జయంతి వేడుకలకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర రెడ్డిని అల్వాల్ గురుద్వారా సంఘం ప్రతినిధులు ఆహ్వానించారు. సిక్కుల ఆరాధ్య దైవం, సిక్కు మత స్థాపకుడు శ్రీ గురునానక్ దేవ్ 555 వ జయంతి వేడుకలను పురస్కరించుకుని అల్వాల్‌లోని గురుద్వారా సంగట్ సాహిబ్ సభ ప్రత్యేక కార్యక్రమాలను నవంబర్ 15న నిర్వహించనుంది. ఈ విశేష వేడుకలకు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డిని గురుద్వారా సంఘం ప్రతినిధులు ప్రత్యేకంగా వారిని కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిక్కు సమాజానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉన్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు, కీర్తనలు, సామూహిక ప్రార్థనలు జరగనున్నాయని ప్రతినిధులు తెలిపారు.

# దళిత బహుజన శ్రామిక యూనియన్ అధ్యక్షుడుగా సతీష్

**కొడంగల్ అక్టోబర్17(జనం సాక్షి) :** దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం సాయిలు ఆధ్వర్యంలో కొడంగల్ ఐ బి గెస్ట్ హౌస్ లో గురువారం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా యస్ .సతీష్, ఉపాధ్యక్షులుగా ఏర్పుల రాములమ్మ, కార్యదర్శి అన్నారం అనంతప్ప, ప్రధాన కార్యదర్శి యం. వెంకటమ్మ, కోశాధికారి ఇశ్వప్ప, సలహాదారులు కుర్వ పద్మని ఎన్నుకున్నారు.



# "ఉత్తమ సేవా రత్న" పత్రం అందుకున్న రొంపల్లి సంతోష్ కుమార్

**తాండూరు అక్టోబర్ 17(జనంసాక్షి) :**
అమరావతిలోని ఆంధ్ర ప్రదేశ్ సచివాలయంలో శిల్ప కల్చరల్ వెల్ఫేర్ ట్రస్ట్ మరియు మహాత్మా గాంధీ ఫౌండేషన్ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి చే తుల మీదుగా "ఉత్తమ సేవా రత్న" సర్టిఫికేట్‌ను తాండూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ ,లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం కోశాధికారి రొంపల్లి సంతోష్ కుమార్ అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉత్తమ సేవ రత్న సర్టిఫికెట్ అందుకోవడం ఎంతో గర్వకారణం అన్నారు. సమాజ సేవలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను తనకు ఇంతటి చక్కటి అరుదైన ఉత్తమ సేవ రత్న రావడం సంతోషకరమన్నారు. సమాజ సేవలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.



## వివాదంలో తలదూర్చిన ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష జరిమానా

**యాచారం, అక్టోబర్ 17 (జనం సాక్షి ):** ఫిర్యాదుదారుని భూమిలోకి అక్రమంగా ప్రవేశించి నష్టం కలిగించిన భూవివాదంలో తల దూర్చిన ఇద్దరు వ్యక్తుల్ని కోర్టు నిందితులుగా గుర్తించి శిక్షించింది. గురువారం హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఫిర్యాదుదారుని భూమిలోకి అక్రమంగా ప్రవేశించి నష్టం కలిగించిన కందుకూరు మండలం మీరాన్పేట్ గ్రామానికి చెందిన ఎరగండిండ్ల పెద్ద ఈదయ్య, ఎరగండిండ్ల సత్తయ్య ఓ ఫిర్యాదుదారుని భూమిలో అక్రమంగా ప్రవేశించి నష్టం కలిగించారని పేర్కొన్నారు. ఎ -1 నిందితునిగా ఈదయ్యను ఎ -2 నిందితునిగా సత్తయ్య ఇబ్రహీంపట్నం 16వ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి హిమబిందు గుర్తించారని స్పష్టం చేశారు. నిందితులుగా పేర్కొనబడిన ఒక్కొక్కరికి రూ. 2,500లు జరిమానా 2 నెలల జైలు శిక్ష విధించినట్లు పేర్కొన్నారు.

# ఆమె సంకల్ప స్ఫూర్తి

**కీసర, అక్టోబర్ 17 (జనంసాక్షి) :**
ఆకర్షణ సతీష్ కృషి అభినందనీయమని, ఆమె సంకల్పం స్ఫూర్తి దాయకమని, లైబ్రరీలు స్థాపిస్తు, సామాన్యులకు విజ్ఞానంను దగ్గర చేస్తున్న ఆకర్షణ అక్షర సేవకు జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కినందుకు ఆనందంగా ఉందని నాగారం సెరినిటి పాఠశాల కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి పేర్కొన్నారు. గురువారం నాగారం సెరినిటి ఉన్నత పాఠశాలలో ఆకర్షణ 17వ లైబ్రరీనీ ప్రారంభించారు. దాదాపుగా 525 పుస్తకాలు సేకరించి పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆకర్షణ సతీష్ మాట్లాడుతూ.. తాను పెద్ద అయ్యాక స్పేస్ సైంటిస్ట్ అవ్వాలనేది తన జీవిత లక్ష్యమని తెలిపారు. పుస్తక పఠనంలో ఎంతో ఆసక్తి ఉన్న నాకు, తనలాంటి ఎంతో మంది చిన్నారులకు పుస్తకాలు అందిస్తూ, వారి విజ్ఞానాన్ని పెంపొందించేందుకు తోడ్పాడలని కోరుకుంటున్నా అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జంగి రెడ్డి మాట్లాడుతూ.. నాగారం సెరినిటి పాఠశాల కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి మాట్లాడుతూ..12 సంవత్సరాల చిన్నారి ఆకర్షణ సతీష్ కృషి గురించి తెలుసుకున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశమంతా ఆసక్తిగా, వినే మన్ కీ బాత్‌లో చెప్పారు. అలాగే ప్రత్యేకంగా ఆకర్షణ ను డిల్లీకి ఆహ్వానించి కలిసారు అన్నారు. అలాగే 2024 ఆగస్టు15 వ తేదీ న ప్రత్యేక అతిథిగా ఆహ్వానించారు. మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలామ్ ఈ అమ్మాయి కి ఆకర్షణ అని నామకరణం చేయటం ఒక విశేషం. అలాగే ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆకర్షణను ఆహ్వానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ప్రదాని స్వయంగా ఆకర్షణ కు అందజేసిన పుస్తకాలలో, ఒకదానినీ పాఠశాల కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి కి ఆకర్షణ సతీష్ అందజేశారు. దమ్మాయిగూడ బాలగోకులం శాఖ అధ్యక్షులైన రఘునాథమీనన్ మాట్లాడుతూ.. చిన్న వయసులోనే పెద్ద సంకల్పం తో ముందు కు వెళుతున్న ఆకర్షణ జీవితం ఆదర్శనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల బృందం తదితరులు పాల్గొన్నారు.







# బండ్లగూడ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్

**చంపాపేట్ (జనం సాక్షి) :**
చంద్రయాన్ గుట్ట డివిజన్ పరిధిలో బండ్ల గుడ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించారు. చంద్రయాన్ గుట్ట నియోజకవర్గం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిసిపి వెంకటేశ్వర్లు, ఏసిపి లక్ష్మణ్, సిఐ శ్రీను నాయక్, ఎస్సై రాంబాబు, అక్బర్ షరీఫ్ ఆదేశం అనుసారంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆర్ ఎస్ ఐ యన్. రాఘవేందర్ హెచ్చరించారు. ఈ డ్రైవ్ లో ట్రాఫిక్ పోలీసులు వాహనాల, 40 ఫోర్ వీలర్, 30 ద్విచక్ర వాహనాలు,40 ఆటోలపై చలాను విధించినట్లు తెలిపారు. రోడ్డుపైనే ఇరువైపుల వాహనాలను నిలిపి ట్రాఫిక్ ఇబ్బందులను సృష్టిస్తున్నారని, అదే విధంగా పండ్ల బండ్లు వద్ద ట్రాఫిక్ ఇబ్బందుల ఫిర్యాదులు వస్తున్నాయని దీనిపై కూడ ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లైసెన్సు, హెల్మెంట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రహదారిపై వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలని సూచించారు. అలాగే వాహనాలకు సంబంధించి ఇన్సూరెన్స్ ప్రతి సంవత్సరం విధిగా రెన్యువల్ చేయించుకోవాలన్నారు. ప్రయాణం చేసేటప్పుడు అనుకోకుండా ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఇన్సూరెన్స్ లేని సమక్షంలో వారికి ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం వచ్చే అవకాశం ఉండదని అన్నారు ముఖ్యంగా మద్యం సేవించి సెల్ఫోన్ మాట్లాడుతూ.. డ్రైవింగ్ ఎట్టి పరిస్థితులు చేయకూడదని అన్నారు.



ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ కనిపిం చకుండా చేసినట్లయితే వాహన యజమాని పై మోటర్ వెహికల్ యాక్ట్ 129 (2) రూ. 2 వేలు వరకు జరిమానా లేదా నెల రోజులు జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. ఒకవేళ బాలురు తల్లిదండ్రులతో పాటు వారికి వాహనాలు ఇచ్చి యజమానులను కౌన్సిలింగ్ హాజరు కావాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. ఆ తర్వాత న్యాయస్థానం ముందు హాజరై జరిమానా కూడా చెల్లించాలన్నారు. తల్లిదండ్రులు యజమానులు ఎట్టి పరిస్థితులలో మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు. దాడులు కొనసాగిస్తామని చెప్పారు. డ్రైవింగ్ లైసెన్సులు ఇతర పత్రాలు లేని పలువురు వాహనాలపై కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ మల్లయ్య, శివకుమార్, సురేందర్, లింగారెడ్డి, రమేష్, వెంకటయ్య, రాజా వర్ధన్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా చేపట్టిన సిసి రోడ్ల పనులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్17 జనంసాక్షి :**
జిల్లా లో ఎంపి ల్యాడ్స్ నిదుల ద్వార చేపట్టిన సిసి రోడ్ల పనులను పరిసీలించిన జిల్లా అదనపు కలెక్టర్ స్తానిక సమస్తలు సుదీర్. గురువారము జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వికారాబాద్ మండలం మైలారం దేవరాంపల్లి గ్రామంలో ఐదు సిసి రోడ్ల పనులను పరిశీలిం చారు. గ్రామంలో సిసి రోడ్లకు సంబంధించిన పనులు పూర్తి అయినందున కలెక్టర్ ఆదేశాల మేరకు పరిశీలించడం జరుగుతుంద ని అన్నారు. ఇంకా ఏమైనా పనులు పెండింగ్ ఉంటె పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. అనంతరమ గ్రామం లో అమ్మ ఆదర్శ పాటశాల పనులు, అంగన్వాడి సెంటర్ పనులను ఈ సందర్భంగా



పరిశీలించారు. విద్యా బోధనా పై విద్యార్థులతో చర్చించారు. మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశించారు. అదనపు కలెక్టర్ తో పాటు ఏంపిడిఓ వినయ్ కుమార్, ఏంపిఓ దయానంద్, పిఆర్డిఇలు, ఇఇలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికీ ఆదర్శం

**రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (జనంసాక్షి):** వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికీ ఆదర్శమని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించా రు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచం ఉన్నంత వరకు రామా యణం, వాల్మీకి చరిత్ర ఉంటుందని అన్నారు. ఇతిహాసాలోని సారాంశాలను ఈ తరం పిల్లలకు అర్థమయ్యే విధంగా చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఏఓసునీల్ నాతాని, బిసి వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ డి.కేశురాం, తెలంగాణ రాష్ట్రం బోయ సంఘం అధ్యక్షుడు బోయ లక్ష్మణ్,బోయ సంఘం నాయకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సొంత వ్యాపారాలతో ఆర్థికంగా ఎదగాలి

**బిఎస్ఆర్ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి**

**బషీరాబాద్,అక్టోబర్ 17 (జనం సాక్షి)** బషీరాబాద్ మండల కేంద్రంలో గురువారం రోజున జై భవాని హెూటల్,అషుతోష్ మహాదేవ్ బట్టల షాపులను ప్రారంభించడానికి ఆర్బీఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా ఆర్బీఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ శ్రీకాంత్ గౌలి,రమేష్ దాదా,లచ్చిరామ్ కలిసి శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,మార్కెట్ కమిటీ చైర్మన్ జి.మాధవరెడ్డి,వైస్ చైర్మన్ చంద్ర నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్,సాయిలు గౌడ్, సిద్ధార్థ,నరేష్ చవాన్,తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ నాయకుల కృషి

**రాజేంద్రనగర్, అక్టోబర్17(జనంసాక్షి)**
మణికొండలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజా ఏకాభిప్రాయం మేరకు సమస్యల ను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరి స్తున్నారు. గత కొన్ని రోజుల కిందట డాలర్ హిల్స్ కాలనీ, ఖిజ్రా కాలనీ దగ్గర నిర్మించిన నీటిని పంప్ చేసే బూస్టర్ వినియోగంలో ట్రాన్స్ఫార్మర్ లేదని కొద్ది కాలం, సాంకేతిక కారణాల వల్ల మరి కొద్ది కాలంగా నిరుపయోగంగా ఉన్న విషయమై వాటర్ వర్క్స్ జనరల్ మానేజర్ రామకృష్ణా రెడ్డికి వ్రాత పూర్వక పిర్యాదు తో 18 వ డివిజన్ జనరల్ మానేజర్ ను, డిప్యూటీ జనరల్ మేనేజర్ లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కుంభగళ్ల ధనరాజ్, సీనియర్ నాయకులు ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్ రావు, ఉపేంద్రానాథ్ రెడ్డి, కిరణ్, ప్రవీణ్, రమేష్, ఏం.కృపాకర్, సయ్యద్ ఆరీఫ్ సయ్యద్ అష్ఫక్ అలి, సయ్యద్ రఫీక్ లు ఉన్నారు.

# కుక్కతో భయం భయం

- అద్దె ఇంట్లో 9 కుటుంబాలు ఇంటికి దూరం
- ఓ ఇంట్లో కుక్క ఈనడంతో బెంబేలు
- ప్రభుత్వ ఫోను ఎత్తని మున్సిపల్ కమిషనర్
- కుక్కను సంరక్షణ కేంద్రానికి పంపించేది మాది కాదంటే మాది కాదు
- పశువైద్యాధికారికి ఫిర్యాదు చేయాలంటూ మున్సిపల్ కమిషనర్
- మేము చికిత్సలు మాత్రమే చేస్తామంటూ పశు వైద్యాధికారి
- పాఠశాలలు తెరిచిన వెళ్ళని చిన్నారులు
- ఒక వ్యక్తిని కుక్క కరిచి ఆరు రోజులైనా స్పందించని అధికారులు
- మునిసిపల్ అధికారుల జవాబుదారీతనం ఇదేనా?





శంకర్పల్లి అక్టోబర్ 17(జనంసాక్షి )
ఆయనో మున్సిపల్ కమిషనర్... ప్రజలకు జవాబు దారితనంగా 24 గంటల పాటు ప్రజలు ఎప్పుడు ఫోన్ చేసినా ఆయన ఉపయోగించే ప్రభుత్వ ఫోన్ లేపి మాట్లాడి సమస్య తెలుసుకొని పరిష్కరించాలి... కానీ ప్రభుత్వ ఫోన్ వాడే సంబంధిత అధికారి ఫోన్ లేపడం మాట్లాడడు... ఆయన ఎవరో కాదు నగరానికి నాలుగు పదుల దూరంలో ఉన్న శంకర్పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్... వివరాల్లోకి వెళ్తే శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని భవాని నగర్ కాలనీలో ఓ ఇంట్లో 9 కుటుంబాలు అద్దెకు ఉంటున్నాయి. దసరా సెలవులు రావడంతో అందరూ ఇళ్లకు వెళ్లిపోయారు. ఎవరూ లేకపోవడంతో ఇంట్లోనే కింది పోర్షన్లో కుక్క ప్రసవం జరిగింది. పిల్లలతో నివాసం ఉంటుంది. ఎవరైనా గేటు తెరుచుకొని ఇంట్లోకి వచ్చినా ఇంటి నుంచి బయటికి వెళ్లిన వారిపై దాడి చేస్తుంది. దసరా సెలవులు పూర్తి అయి పాఠశాలలో తెరుచుకోనున్నాయి. అనుకోకుండా ఈ నెల 9వ తేదీన అదే ఇంట్లో అద్దెకు ఉండే శివకుమార్ అనే వ్యక్తి గేటు తెరుచుకుని ఇంట్లోకి వెళ్ళగా ఆయనపై దాడి చేసి గాయపరిచింది. భయాందోళనతో పరుగులు తీశాడు. విషయం ఇంటి యజమానికి చేరవేశాడు. ఇదే విషయాన్ని ఈనెల 14వ తేదీ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో జరిగిన సంఘటన వివరాలను వాట్సప్ ద్వారా చేరవేశారు. మీరు విలేకరులైతే ఏంటి మీ ఇష్టం వచ్చినప్పుడు ఫోన్ చేయడమేనా? అని కసురుకోవడం పెద్ద వివాదాస్పదంగా మారింది. జరిగిన సంఘటన గురించి మానవతా దృక్పథంతో సహకరించాలని వేడుకోగా పశువైద్యాధికారిని సంప్రదించాలని సూచించాడు. తీరా బాధితుడు పశువైద్యాధికారిని సంప్రదించగా కుక్కను సంరక్షణ కేంద్రానికి తాము తరలించలేమని కేవలం చికిత్సలు మాత్రమే తాము చేస్తామని ఆమె చెప్పడంతో బాధితుడు తిరిగి కమిషనర్కు వాట్సప్ కాల్ చేయడంతో మున్సిపాలిటీలో పనిచేసే ముగ్గురిని కలవాలని వారికి విషయం చెప్తే వారు కుక్కలా సంరక్షణ కేంద్రానికి సమాచారం ఇస్తారని కమిషనర్ శ్రీనివాస్ చెప్పడం గమనార్హం. ఆ సిబ్బందిలో ఒకరైన శాంతి కుమార్ కుక్కల సంరక్షణ కేంద్రం వారు వచ్చినప్పుడు దానిని పంపిస్తామంటూ సమాధానం చెప్పి చేతులు దులుపుకున్నాడు. మీ కమిషనర్ సార్ నీకు చెప్పమన్నాడు.. ఇక్కడ పరిస్థితి సీరియస్ గా ఉందంటూ వారికి చెబితే వారు త్వరగా వచ్చి కుక్కను తీసుకెళ్తారేమో చూడండి అంటూ మొరపెట్టుకోగా సరే సరే అంటూ ఫోన్ పెట్టేసాడు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా కలెక్టర్ మున్సిపల్ పరిపాలన శాఖ ఉన్నతాధికారులు స్పందించి కమిషనర్ తీరుపై విచారణ జరిపి పేద ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.





# అందరికి అందుబాటులో గ్రంథాలయ సేవలు

- **జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర శాసనసభాధిపతి జి. ప్రసాద్ కుమార్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్17 జనం సాక్షి :** జిల్లా గ్రంథాలయం పేరు ప్రతిష్టలకు నిలయమని, అట్టి పేరును కంటిన్యూ చేస్తూ ముందుకు వెళ్లాలని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారము అంబేద్కర్ భవనములో నిర్వహించిన నూతన జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిదిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఈరోజు ప్రమాణ స్వీకారం చేసిన యస్ రాజేష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయం మేరకుగ్రంథాలయ చైర్మెన్ గా నియమించడం జరిగిందన్నారు. చాల గొప్ప వారు గ్రంథాలయ చైర్మెన్ లుగా పనిచేశారు. విద్యకు నిలయం వికారాబాద్ జిల్లా పెట్టింది పేరని, జిల్లా గ్రంథాలయ పేరు ప్రతిష్టలను కంటిన్యూ చేస్తూ ముందుకు వెళ్ళాలని, ముఖ్య మంత్రి జిల్లా కు సంబంధించి నిధులు తీసుకురండి సహకార మందిస్తామన్నారు. నిరుద్యోగులకు ఎలాంటి నిరాశ కలుగకుండా వారికీ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అవుతున్న వారికి ఉపయోగపడే విధంగా అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఏర్పాటు చేయాలన్నారు. గ్రంథాలయ భవన నిర్మాణం కోసం భూమి ఎంత కావాలో ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా ను అభివృద్ధి పథం లో ముందుకు తీసుకెళ్లాలని, గ్రంథాలయ సేవలు అన్ని గ్రామాలకు తీసుకువెళ్ళే విధంగా పని చేయాల్సిందిగా కోరారు. తెలంగాణా రాష్ట్ర శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వెనుకబడిన ప్రాంతం ప్రతి గ్రామం లో ప్రతి పేదవారి అందరికి గ్రంథాలయ సేవలు అందుబాటులో ఉండే విదంగా చూడాలన్నారు. తను లైబ్రరి లో చదివానని గత స్మృతులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మెన్ కు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ తను లైబ్రరిలో చదివానని, ప్రశాంత వాతావరణంలో అన్ని పుస్తకాలు చదివే వీలు ఉంటుందని, ఉన్నత స్తానం చేరుకోవచ్చని అన్నారు అందరు గ్రంథాలయ పుస్తకాలు చదవాలని, కొత్త పుస్తకాలు, కొత్త భావాలతో యువతకు సందేశమిచ్చే విధంగా ఏర్పాటు చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి, శాసనసభ్యులు టి రాంమోహన్ రెడ్డి, బి మనోహర్ రెడ్డి, వైశ్య ఫెడరేషన్ చైర్మన్ కల్వ సుజాత, అదనపు కల్లెక్టర్ లింగ నాయక్, మున్సిపల్ చైర్మన్ చిగుల్లపల్లి మంజుల రమేశ్, ఆర్ డి ఓ వసుచంద్ర ,స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలను టార్గెట్ చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలి

**బిజెపి చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి**

**చేవెళ్ల, అక్టోబర్ 17 (జనంసాక్షి)**

దేవాలయాలపై దాడులకు పాల్పడిన వారిని ప్రభుత్వాలు కఠినంగా శిక్షించాలని బిజెపి చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అతెల్లి అనంత్ రెడ్డి డిమాండ్ చేశారు. సికింద్రా బాద్‌లోని ముత్యాలమ్మ గుడిలో విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని ఆయన ఖండించారు. గురువారం చేవెళ్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ...ముత్యాలమ్మ గుడిలో విధ్వంసం సృష్టించిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవల కాలంలో హైదరాబాద్ మహానగరంలో దేవాలయాలు, హిందువులపై దాడులు పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. హిందువులను టార్గెట్ చేస్తూ ఒక వర్గం వారు దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో మత ఘర్షణలు రేకెత్తి అలజడులు సృష్టించాలని పన్నాగం పన్నుతున్నారని ఆరోపించారు. ముత్యాలమ్మ గుడి ఘటనపై రాష్ట్ర ప్రభుత్వంలోని మంత్రులెవరు స్పందించకపోవడం దురదృష్టకరమ న్నారు. ఇప్పటికైనా హిందువులంతా ఏకం కావాలని కోరారు. హిందూ సమాజాన్ని దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత హిందువుల పైనే ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. హింసను ప్రేరేపించే వారిపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

# రామాయణ మహా కావ్యాన్ని మానవాళికి అందించిన మహోన్నత వ్యక్తి వాల్మీకి

**మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్**



**తాండూరు అక్టోబర్ 17(జనంసాక్షి)**

రామాయణ మహా కావ్యాన్ని మానవాళికి అందించిన మహోన్నత వ్యక్తి వాల్మీకి మహర్షి అని మున్సిపల్ చైర్పర్సన్ తాటికొండ స్వప్న పరిమళ్ పేర్కొన్నారు.గురువారం తాండూరు పట్టణం వాల్మీకి నగర్ లో వెలసిన వాల్మీకి దేవాలయంలో రామాయణ మహా కావ్య సృష్టికర్త మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఘనంగా ఏర్పాట్లను నిర్వహించారు. వాల్మీకి జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమల్, కాంగ్రెస్ నాయకులు వాల్మీకి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాల్మీకి జయంతి పునస్కరించుకొని వాల్మీకి దేవాలయంలో ఉదయం నుండే అభిషేకం, అలంకరణ, మహా ప్రసాదం తదితర ఏర్పాట్లను ఆలయ నిర్వాహకులు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్ మాట్లాడుతూ వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వేటగాడైన రత్నాకరుడు తారక మంత్రోపదేశం పొంది వాల్మీకిగా మారి రామాయణ కావ్యాన్ని రచించిన క్రమాన్ని తెలుసుకొంటే ఆధ్యాత్మిక జ్ఞానం విలువ తెలుస్తుందన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా దైవ చింతన కలిగే ప్రతి ఒక్కరికీ, వాల్మీకిని ఆరాధించేవారందరికీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోవివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రభాకర్ గౌడ్, సోమశేఖర్,భరత్ రెడ్డి, శ్రీనివాస్,నాగారం మల్లేశం తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# గ్రామ ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**పెంపుడు జంతువుల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలి.**
**ఆర్బిఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి.**



**యాలాల అక్టోబర్ 17(జనంసాక్షి)**

గ్రామ ప్రజలు జాగ్రత్తతో ఉండాలని ఆర్బిఓఎల్ సీఈఓ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. యాలాల మండలం రేళ్ళగడ్డ తండాలో ఇటీవలే జరిగిన అనుమానాస్పద ఎద్దు మృతి మరియూ భయాందోళనకు గురి చేస్తున్న చిరుత పులి సంచారం విషయం తెల్సుకున్న ఆర్బిఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్బిఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ మరియు పోలీసు అధికారులు రక్షణ చర్యలు తీసుకుంటున్నారని, తాను మరియు స్థానిక కాంగ్రెస్ నేతలు అందరూ అందుబాటులో ఉన్నామని భరోసా కల్పించారు. సంబందిత శాఖలకి, అధికారులకు సంఘటనను దృష్టిలో ఉంచుకొని వేగవంతంగా పని చేయాలని కోరారు. ఆయా శాఖల అధికారులు కూడా తగిన జాగ్రత్త లు పాటించాలి .చుట్టు ముట్టు సమీప ప్రాంతాల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. పెంపుడు పశువుల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలి మేకలు గొర్రెలు ఆవులు, ఎడ్లు ,గేదెలు కోళ్ళు ఒంటరి ప్రాంతంలో కట్టేసి ఉంచారాదు. రైతులు రాత్రి పూట మరియు తెల్లవారు జామున ఒంటరిగాబయటకి వెళ్లరాదని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



# శ్రీ వాల్మీకి మహర్షి ఆశయాలు సాధించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

**శ్రీ వాల్మీకి మహర్షి ఉత్సాహ కమిటీ అధ్యక్షులు బోయ జగన్**

**మోమిన్ పేట అక్టోబర్ 17 (జనం సాక్షి) :** శ్రీ వాల్మీకి మహర్షి ఆశయాలు సాధన కోసం ప్రతి ఒక్క బోయ కులస్తులందరూ ముందుకు వచ్చి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాల్మీకి మహర్షి ఉత్సాహ కమిటీ చైర్మన్ బోయ జగన్ పేర్కొన్నారు గురువారం మండల పరిధిలోని ఎనతల గ్రామంలో బోయ ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ శంకర్ భారత్ మహారాజ్ ఆశ్రమంలో జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వహించిన శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలకు వాల్మీకి మహర్షి చిత్ర ఫటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ. ఈ దినం జాతిని గుర్తుంచుకునే రోజు, ప్రపంచం ఉన్నంతవరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందని,ఇతిహాసాల్లో మొదటిది రామాయణం, పెద్దది మహాభారతం. అలాంటి రామాయణాన్ని రచించింది ఒక బోయ కులానికి చెందిన చోరుడు అయిన వాల్మీకి. ఈయన ఇచ్చిన స్ఫూర్తితో అనేక మంది రచయితలుగా, కవులుగా మారారని అన్నారు. ఇతిహాసాలోని సారాంశాలను ఈ తరం పిల్లలకు అర్థమయ్యే విధంగా పాఠశాల కరికులంలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి గొప్ప వారి చరిత్రల గురించి తెలుసుకోవడం నేటి తరానికి మాకు వాల్మీకి ఆశయాలు చాలా అవసరమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జగన్ శ్రీనివాస్ వెంకటేశం శ్రీశైలం గ్రామస్తులు బోయ కులస్తులు పాల్గొన్నారు.

# భూగర్బ డ్రైనేజీ పైప్ లైన్ పనులకు నిధులు మంజూరు చేయాలి

**జల మండలి ఎండి అశోక్ రెడ్డికి మొద్దు లచ్చిరెడ్డి వినతి**



**ఎల్ బి నగర్ అక్టోబర్ 17(జనం సాక్షి ) :** శివారు కాలనీ ప్రాంతాల్లో ఉన్న అన్ని కాలనీలలో నూతన భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ కొరకు నిధులు మంజూరు చేయాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కలిసి వినతపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సంద్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. డివిజన్ పరిధిలోని శివారు కాలనీలలో ప్రజలు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ లేక రోడ్ల నిర్మాణం చేపట్టలేకపోతున్నామని. కాలనీ రోడ్ల పైన వృద్ధులు,మహిళలు మరియు చిన్నపిల్లలు తిరగలేని పరిస్థితుల్లో ఉన్నారని. వారు పేరు కొన్నారు. ప్రతి నెల సెప్టిక్ ట్యాంకుల పరిశుభ్రం కోసం 3000 నుంచి 4000 రూపాయల వరకు ఖర్చు వస్తుందని. సామాన్య ప్రజలు శుభ్రం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని.. కాలనీలోనీ ప్రజలు ఇల్లు నిర్మించుకునే సమయంలో పర్మిషన్ల కోసం మరియు టాక్స్ ల రూపంలో లక్షలు కడుతున్నారని కావున కనీస మౌలిక వసతులు కల్పించాలని అందులో భాగంగా భూగర్భ డ్రైనేజీ పనుల కొరకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ ను కోరడం జరిగింది.

# కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 17 (జనం సాక్షి)**

కుత్బుల్లాపూర్ జంట సర్కిల్‌ల కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీ గురువారం ఎమ్మెల్యే వివేకానందను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిల్ లో కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రేపన్ గిరిబాబు, కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం కేపీ వివేకానంద మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు చైర్మన్ ముత్యాలు, సలహాదారులు గణేష్,వేముల నరేష్, విజయసాగర్ రెడ్డి, అధ్యక్షులు రేపన్ గిరిబాబు, కార్యనిర్వాహక అధ్యక్షులు సాయి బాబా, ఉపాధ్యక్షులు నరేష్ కుమార్, నరసింహ, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయక్,జాయింట్ సెక్రటరీ మల్లేష్, కోశాధికారి వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవరాజు పాల్గొన్నారు.






# దాతల సహకారం మరువలేనిది

**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 17(జనం సాక్షి ):** ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ ఎం ఎం ఎస్ చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్, ఐడి కార్డ్స్ అందజేసిన మంకాల శేఖర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు సూదిని అరుణశ్రీ, ప్రముఖ సంఘ సేవకులు బజార్ బిక్షపతి, అదే విధంగా పాఠశాలకు 15 చైర్స్ అందజేసిన శ్రీశైలం, ఈ సందర్భంగా దాతలకు ప్రధానోపాధ్యాయులు మరోజు సుధాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంకాలశేఖర్ రెడ్డి మాట్లాడుతూ దాతల సహకారం ఎల్లప్పుడూ పాఠశాలకు ఉంటుందని అన్నారు. పాఠశాల విద్యార్థులు మంచి భవిష్యత్తు కొరకు కష్టపడి చదవాలని కోరారు. విద్యార్థులకు సహాయ సహకారాలు తాము అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అరుణ శ్రీ, వెంకటయ్య, రాజేందర్, సుజాత, వరలక్ష్మి,బాలశౌరి,శ్రీలత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు



## అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్‌కు భూమి పూజ

**వికారాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 17 (జనం సాక్షి):** వికారాబాద్ జిల్లా లో అడ్వాన్సు ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్ భూమి పూజ నిర్వహించారు .గురువారము పట్టణంలోని రాజీవ్ గృహ కల్ప ప్రాంతంలో అర్ధ ఎకరా భూమిలో సుమారు 5 కోట్ల వ్యయం అంచనాతో అడ్వాన్సు ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. భావన నిర్మాణం యొక్క ప్లాన్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , అదనపు కలెక్టర్ లింగ నాయక్, పరిగి ఎమ్మెల్యే రామ్ మోహన్ రెడ్డి, ఆర్డీఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మి నారాయణ, ఐటిఐ ప్రిన్సిపాల్ నరేంద్ర బాబు, టిజిఐఐసి సిబంది తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు

**శామీర్ పేట(జనం సాక్షి ) :** అమ్మవారి ఫలహారం బండిని ఘనంగా ఊరేగించారు. మండల కేంద్రం శామీర్ పేట శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం లో భాగంగా బుధవారం బోనాల అనంతరం రాత్రికి అమ్మవారి ఫలహారం బండిని ఊరేగించారు. శామీర్ పేట సబ్ రిజిస్టర్ కార్యాలయం సమీప నుంచి గొర్రె పొట్టేళ్ల వాహనంపై అమ్మవారిని ఏర్పాటు చేసి ఫలహారం బండిని ఆలయం వరకు ఊరేగించారు. యువకులు ఎంతో ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. మహిళలు, యువతులు ఉత్సాహంతో పాల్గొని నృత్యాలు చేశారు.

## విధుల్లో చేరిన ఉపాధ్యాయులు

**శామీర్ పేట ( జనం సాక్షి ) :** డిఎస్సి-2024 లో భాగంగా శామీర్ పేట, ముడుచింతలపల్లి మండలాలకు ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు శామీర్ పేట మానవ వరుల కేంద్రం వద్ద స్వాగతం పలికి వారికి ఉపాధ్యాయ ఐడి కార్డులు, దరఖాస్తులను మండల రిసోర్స్ పర్సన్ వెంకట్ రాంరెడ్డి అందించారు. ఈ సందర్భంగా పిఆర్టియు మేడ్చల్ -మల్కాజ్ గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రామిడి వెంకట్రామ్ రెడ్డి, అధ్యక్షుడు టి.శ్రీధర్ పిఆర్టియు మేడ్చల్ -మల్కాజ్ గిరి జిల్లా శాఖ పక్షాన నూతన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న పైలెట్ రోహిత్ రెడ్డి దంపతులు



**తాండూరు అక్టోబర్ 17(జనంసాక్షి) :** మాజీ ఎమ్మెల్యేపైలెట్ రోహిత్‌రెడ్డి దంపతులు గురువారం ఉదయం శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు. పైలెట్ పెళ్లిరోజు సందర్భంగా సతీమణి ఆర్తిరెడ్డితో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచరణాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా ఆటంకాలు తొలగి తలపెట్టిన కార్యక్రమంలో విజయవంతం చేకూరాలని దీవించారు.

## జిహెచ్ఎంసి కార్యాలయంలో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి



**హైదరాబాద్ సిటీ, అక్టోబర్ 17(జనంసాక్షి):** రామాయణ మహా కావ్య రచయిత మహర్షి వాల్మీకి జయంతిని జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు సి ఎన్ రఘు ప్రసాద్, నళిని పద్మావతి, సిపిఆర్ఓ ముర్తుజా అలీ, ఏఎంసీలు రమణ, శారద, జిహెచ్ఎంసి, ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ద

## కాంగ్రెస్ దాడులపై డీజీపీకి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిథి అక్టోబర్ 17 (జనంసాక్షి):** బీఆర్ఎస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, శాసనమండలి ప్రతిపక్ష నాయకులు ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి గురువారం రాష్ట్ర డిజిపి జితేందర్ దృష్టికి తీసుకెళ్లారు. బీఆర్ఎస్ నాయకుల బృందంతో కలిసి డిజిపికి వినతి పత్రం అందజేసి బీఆర్ఎస్ కార్యకర్తల పట్ల పోలీసులు వివరిస్తున్న తీరును వివరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల పక్షాన ప్రతిపక్ష పార్టీలు తమ స్వరంను వినిపించవలసి ఉంటుందని, ప్రతి చిన్న విషయంపై కార్యకర్తలను టార్గెట్ చేస్తూ ఇబ్బందులకు గురి చేయడం సరికాదని అన్నారు.



జేసిబితో హెూమియోపతి హాస్పిటల్ పరిసరాలు పరిశుభ్రం

బి.యన్.రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్‌జిఒకాలనీ హెూమియోపతి హాస్పిటల్లో చెత్తా చెదారాలు, చెట్ల కొమ్మలు ఎక్కడికక్కడ పేరుకుపోయి వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డికి హెూమియోపతి హాస్పిటల్ డాక్టర్ నర్మద సమాచారం ఇవ్వడంతో స్పందించిన కార్పొరేటర్ హెూమియోపతి హాస్పిటలు సందర్శించి వెంటనే సంబంధిత సిబ్బందితో శుభ్రం చేయించడం జరిగింది. తరచూ శుభ్రపరిచే విధంగ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా బీజేవైఎం సెక్రటరీ పవన్ రెడ్డి, జిహెచ్ఎంసి ఎస్ఎస్ అజీమ్ ఉద్దీన్, జవాన్ యదయ్య,వర్క్ ఇన్స్పెక్టర్ సంజీవరెడ్డి పాల్గొన్నారు.

- ఎల్‌బి నగర్

## వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన రాజేశ్ రెడ్డి

### పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానం

**కొడంగల్ అక్టోబర్17(జనం సాక్షి):-** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం బోంరాస్ పెట్ మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన సేరి రాజేశ్ రెడ్డి వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా గురువారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కొడంగల్ కాంగ్రెస్ పార్టీ నాయకులుపలువురు పాల్గొని శాలువా పూలదండతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మునుముందు ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమములో మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ ముఖ్,శివకుమార్ గుప్తా, మాజీ సర్పంచులు సంజీవ రెడ్డి,వెంకట్ రెడ్డి,బాల్ రెడ్డి, అంజద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్ రెడ్డి, చిన్న నందిగామ సాయిలు,రాములు తదితరులు పాల్గొన్నారు.

